అద్భుత ఉపాధికి.. పరిశోధన డిగ్రీ!

మనదేశంలో సైన్స్ కోర్సులకు మేటి సంస్థ.. ఐఐఎస్సీ! ఇంటర్మీడియట్ విద్యార్హతతోనే ఇక్కడ పరిశోధన కోర్సుల్లో చేరిపోవచ్చు. ఈ సంస్థ నాలుగేళ్ల వ్యవధితో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ (రిసెర్చ్) కోర్సులు అందిస్తోంది. వీటిలో ప్రవేశాలకు ప్రకటన వెలువడింది. జాతీయ స్థాయిలో నిర్వహించే మేటి పరీక్షల్లో ప్రతిభ చూపినవారికి అవకాశం దక్కుతుంది.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ), బెంగళూరుకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది. ఉన్నత ప్రమాణాలకు ఈ సంస్థ చిరునామాగా నిలుస్తోంది. అత్యున్నత నిపుణులు, శాస్త్రవేత్తలతో బోధన, అధునాతన ప్రయోగశాలలు, గ్రంథాలయాలు ఐఐఎస్సీ సొంతం. ఇక్కడ నాలుగేళ్ల బీఎస్సీ రిసెర్చ్ కోర్సు పూర్తి చేసుకున్నవారు ప్రపంచస్థాయిలో పేరున్న సంస్థల్లో అవకాశాలను సొంతం చేసుకోవచ్చు. ఐఐఎస్సీలోనే మరో ఏడాది చదువు పూర్తిచేసుకుని ఎమ్మెస్సీ డిగ్రీ పొందవచ్చు. ఆ తర్వాత పీహెచ్‌డీ దిశగా అడుగులేయవచ్చు.

కోర్సు స్వరూపం

ఇక్కడ బీఎస్సీ రిసెర్చ్ కోర్సు వ్యవధి నాలుగేళ్లు. మొత్తం ఎనిమిది సెమిస్టర్లు ఉంటాయి. మొదటి మూడు అందరికీ ఉమ్మడిగా కొనసాగుతాయి. ఆ తర్వాత మూడు సెమిస్టర్లలో స్పెషలైజేషన్‌లో అధ్యయనం ఉంటుంది. నాలుగో సంవత్సరం పరిశోధన దిశగా ప్యాకల్టీ పర్యవేక్షణలో ప్రాజెక్టులో లీనమవుతారు. కోర్సులో చేరినవాళ్లు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బయాలజీ, మెటీరియల్స్, ఎర్త్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ వీటిలో ఏ సబ్జెక్టునైనా స్పెషలైజేషన్‌గా తీసుకోవచ్చు. ఆసక్తి ప్రకారం కాంబినేషన్ కోర్సులు ఎంచుకోవచ్చు. అయితే అభ్యర్థి అభిరుచితోపాటు మొదటి మూడు సెమిస్టర్లలో చూపిన ప్రతిభ ప్రాతిపదికన స్పెషలైజేషన్ కేటాయిస్తారు.

నాలుగు కోర్సులను మేజర్, మైనర్ డిసిప్లిన్లుగా ఎంచుకోవాలి. ఇంజినీరింగ్ నుంచి ఒక ఎలెక్టివ్ కోర్సు, హ్యూమానిటీస్‌లో ఒక సెమినార్ కోర్సు తీసుకోవడం తప్పనిసరి. కోర్సు పూర్తయిన తర్వాత డిగ్రీలను అభ్యర్థులు తీసుకున్న మేజర్ డిసిప్లిన్ పేరుతో ప్రదానం చేస్తారు. కోర్సులోకి మొత్తం 111 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తారు. మహిళలకు 10 శాతం సూపర్ న్యూమరరీ కోటా సీట్లు ఉంటాయి. తక్కువ ధరకు వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తారు. ట్యూషన్ ఫీజు కూడా నామమాత్రమే. ఎస్సీ, ఎస్టీలు చెల్లించనవసరం లేదు. మిగిలినవారికి ఏడాదికి రూ.పదివేలు. స్కాలర్‌షిప్పులూ అందిస్తారు.

అర్హత: ఎంపీసీ గ్రూపుతో 2022లో ఇంటర్ పూర్తిచేసినవాళ్లు, 2023లో ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాస్తున్నవారు అర్హులు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్‌లు తప్పనిసరిగా చదివుండాలి. ప్రథమ శ్రేణి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. ఎస్సీ, ఎస్టీలు పాసైతే సరిపోతుంది.

ఎంపిక: పరీక్షలేమీ నిర్వహించరు. కేవీపీవై, జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్‌డ్, నీట్ యూజీ వీటిలో ఎందులోనైనా చూపిన ప్రతిభ ద్వారా సీట్లు కేటాయిస్తారు. ఈ ఏడాది నుంచి ఐఐఎస్ఈఆర్ ఆప్టిట్యూడ్ టెస్టుతోనూ అవకాశం కల్పిస్తున్నారు. అభ్యర్థులు వీటిలో ఏదైనా స్కోరుతో ఐఐఎస్సీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఫలితాలు వెలువడనివాళ్లు హాల్‌టికెట్ వివరాలు అందిస్తే సరిపోతుంది. జేఈఈ మెయిన్ లేదా అడ్వాన్స్‌డ్ లేదా నీట్ యూజీ లేదా ఐఐఎస్ఈఆర్‌లో జనరల్ అభ్యర్థులైతే 60 శాతం, ఓబీసీ నాన్ క్రీమీ లేయర్, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలైతే 54 శాతం, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు 30 శాతం మార్కులు సాధించాలి. ఇలా కనీస మార్కులు సాధించిన అభ్యర్థుల జాబితా నుంచి మెరిట్, రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మే 31.
దరఖాస్తు ఫీజు: జనరల్, ఓబీసీ, ఈబీసీలకు రూ.500; ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.250.
వెబ్‌సైట్: https://bs-ug.iisc.ac.in/

సీఆర్‌పీఎఫ్‌లో చేరతారా?

కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ రిజర్వు పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) శాంతి భద్రతల పరిరక్షణలో రాష్ట్రాలకూ, కేంద్రపాలిత ప్రాంతాలకూ సహకరిస్తోంది. తాజాగా దేశవ్యాప్తంగా 9212 కానిస్టేబుల్ (టెక్నికల్, ట్రేడ్స్‌మ్యాన్) నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. పదో తరగతి/ ఐటీఐ పాసైన పురుష, మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

గమనించండి!
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: 27.03.2023
దరఖాస్తుకు చివరి తేదీ: 25.04.2023
సీబీటీ అడ్మిట్ కార్డ్ జారీ: 20.06.2023 నుంచి 25.06.2023 వరకు
కంప్యూటర్ ఆధారిత పరీక్ష తేదీలు: 01.07.2023 నుంచి 13.07.2023 వరకు
వెబ్‌సైట్: http://www.crpf.gov.in

9212 కానిస్టేబుల్ పోస్టులకు నియామక ప్రకటన

ట్రేడ్ టెస్ట్

సీబీటీ, పీఎస్‌టీ, పీఈటీలో ప్రతిభ చూపిన అభ్యర్థులకు ట్రేడ్ టెస్ట్ నిర్వహిస్తారు. ఈ టెస్ట్ 50 మార్కులకు ఉంటుంది. దీంట్లో అభ్యర్థులు 20 మార్కులు పొందాలి. సంబంధిత విభాగాల్లో అభ్యర్థులకు ఉండే పరిజ్ఞానాన్ని పరీక్షించేందుకు ఈ టెస్ట్‌ను నిర్వహిస్తారు. దీంట్లో అర్హత సాధించినవాళ్లను డాక్యుమెంట్స్ వెరిఫికేషన్, డీటెయిల్డ్ మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపికచేస్తారు.

ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (పీఈటీ)

కానిస్టేబుల్/ డ్రైవర్, మోటార్ మెకానిక్ వెహికల్, గార్డెనర్, పెయింటర్, కార్పెంటర్, బ్రాస్ బ్యాండ్, పైప్ బ్రాండ్, కోబ్లర్, టైలర్ అండ్ బగ్లర్ విభాగాలకు చెందిన పురుష అభ్యర్థులు 5 కి.మీ.ల పరుగును 24 నిమిషాల్లో పూర్తిచేయాలి. మహిళా అభ్యర్థులు 1.6 కి.మీ. దూరాన్ని 8.30 నిమిషాల్లో పూర్తిచేయాలి.

- కానిస్టేబుల్/కుక్, వాటర్ క్యారియర్, బార్బర్ అండ్ హెయిర్ డ్రెస్సర్, వాషర్‌మేన్ అండ్ వాషర్ ఉమన్, సఫాయి కర్మచారీ విభాగాలకు చెందిన పురుష అభ్యర్థులు 1.6 కి.మీ. దూరాన్ని 10 నిమిషాల్లో పూర్తిచేయాలి. మహిళా అభ్యర్థులైతే 1.6. కి.మీ దూరాన్ని. 12 నిమిషాల్లో ముగించాలి. పరుగులో అర్హత సాధించలేని అభ్యర్థులను నియామక ప్రక్రియ నుంచి తొలగిస్తారు.

కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ)

ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. 100 ప్రశ్నలకు 100 మార్కులు ఉంటాయి. ప్రశ్నపత్రంలో నాలుగు విభాగాలుంటాయి. పార్ట్-ఎలో జనరల్ ఇంటెలిజన్స్ అండ్ రీజనింగ్‌కు 25 మార్కులు. పార్ట్-బిలో జనరల్ నాలెడ్జ్ అండ్ జనరల్ అవేరెనెస్‌కు 25 మార్కులు, పార్ట్-సిలో ఎలిమెంటరీ మేథమెటిక్స్‌కు 25 మార్కులు, పార్ట్-డిలో ఇంగ్లిష్/ హిందీ భాషకు 25 మార్కులు ఉంటాయి. పరీక్ష వ్యవధి 2 గంటలు.

ప్రశ్నపత్రం ఇంగ్లిష్/హిందీ భాషల్లో ఉంటుంది. నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు సమాధానానికి 0.25 మార్కులు తగ్గిస్తారు. పరీక్ష తేదీ, కేంద్రానికి సంబంధించిన సమాచారాన్ని సీఆర్‌పీఎఫ్ వెబ్‌సైట్‌లోని అడ్మిట్‌కార్డ్ ద్వారా తెలియజేస్తారు. సీబీటీలో అడిగే ప్రశ్నలన్నీ మెట్రిక్యులేషన్ స్థాయిలో ఉంటాయి. సీఆర్‌పీఎఫ్ వెబ్‌సైట్‌లో మాక్‌టెస్ట్ లింక్ అందుబాటులో ఉంది. దీన్ని ఉపయోగించుకుని అభ్యర్థులు తమ సన్నద్ధతను మెరుగుపరుచుకోవచ్చు.

ప్రశ్నలు ఏ అంశాల నుంచి?

జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్: నాన్-వెర్బల్ ప్రశ్నల ద్వారా అభ్యర్థుల విశ్లేషణ సామర్థ్యాన్ని పరీక్షిస్తారు. అనాలిసిస్, సిమిలారిటీస్ అండ్ డిఫరెన్సెస్, స్పేషియల్ విజువలైజేషన్, స్పేషియల్ ఓరియంటేషన్, విజువల్ మెమరీ, డిస్‌క్రిమినేషన్, అబ్జర్వేషన్, రిలేషన్‌షిప్ కాన్సెప్ట్స్, అరిథ్‌మెటికల్ రీజనింగ్, ఫిగరల్ క్లాసిఫికేషన్, అరిథ్‌మెటిక్ నంబర్ సిరీస్, నాన్-వెర్బల్ సిరీస్, కోడింగ్ అండ్ డీకోంగ్.. మొదలైనవి ఉంటాయి.

జనరల్ నాలెడ్జ్ అండ్ జనరల్ అవేరెనెస్: ఈ విభాగంలోని ప్రశ్నల ద్వారా పర్యావరణం మీద అభ్యర్థికి ఉండే పరిజ్ఞానాన్ని పరీక్షిస్తారు. వర్తమానాంశాల మీద అభ్యర్థికి ఉండే పట్టునూ పరీక్షిస్తారు. క్రీడలు, చరిత్ర, సంస్కృతి, జాగ్రఫీ, ఎకనమిక్ సైన్స్, జనరల్ పాలసీ, భారత రాజ్యాంగం, సైంటిఫిక్ రిసెర్చ్ మొదలైన అంశాల మీద ప్రశ్నలు వస్తాయి. వీటిని ప్రత్యేకంగా చదవాల్సిన అవసరం ఉండదు. రోజూ వార్తాపత్రికలను చదవడం వల్ల జాతీయ, అంతర్జాతీయ వర్తమానాంశాలపై పట్టును సాధించవచ్చు.

ఎలిమెంటరీ మ్యాథమెటిక్స్: ఈ పేపర్‌లో నంబర్ సిస్టమ్స్, కంప్యుటేషన్ ఆఫ్ హోల్ నంబర్స్, డెసిమల్స్ అండ్ ఫ్రాక్షన్స్ అండ్ రిలేషన్‌షిప్స్, ఫండమెంటల్ అరిథ్‌మెటికల్ ఆపరేషన్స్, పర్సంటేజెస్, రేషియో అండ్ ప్రపోర్షన్, యావరేజెస్, ఇంటరెస్ట్, ప్రాఫిట్ అండ్ లాస్, డిస్కౌంట్, మెన్సురేషన్, టైమ్ అండ్ డిస్టెన్స్, రేషియా అండ్ టైమ్, టైమ్ అండ్ వర్క్ మొదలైన అంశాల నుంచి ప్రశ్నలుంటాయి.

ఇంగ్లిష్/హిందీ: దీంట్లో ఇంగ్లిష్, హిందీ భాషల్లో అభ్యర్థికి ఉండే ప్రాథమిక పరిజ్ఞానాన్ని పరీక్షించే విధంగా ప్రశ్నలు అడుగుతారు.

త్వరగా ఉద్యోగం సంపాదించాలంటే..?

ఐదు సంవత్సరాల కిందట బీఎస్సీ (కంప్యూటర్స్) పాసయ్యాను. ఈ ఏడాది ఎన్‌సీహెచ్ఎం-జేఈఈ రాయొచ్చా? ఇప్పుడు ఏ కోర్సు చేస్తే త్వరగా ఉద్యోగం సంపాదించవచ్చు?
– టి.సునీల్‌కుమార్

ఎన్‌సీహెచ్ఎం- జేఈఈ (నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్‌మెంట్ జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్)లో మెరుగైన ర్యాంకు సాధించినవారికి బీఎస్సీ (హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్)లో ప్రవేశం లభిస్తుంది. ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సంవత్సరానికి ఒకసారి ఇంగ్లిష్/హిందీ మీడియాల్లో నిర్వహిస్తుంది. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎన్‌సీహెచ్ఎం- జేఈఈ నోటిఫికేషన్ ఇటీవలే విడుదలయింది. దరఖాస్తు చేయడానికి చివరి తేదీ 27 ఏప్రిల్. జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం ఈ కోర్సులో చేరడానికి గరిష్ఠ వయఃపరిమితి లేదు.

ఎన్‌సీహెచ్ఎం- జేఈఈలో న్యూమరికల్ ఎబిలిటీ అండ్ అనలిటికల్ ఆప్టిట్యూడ్‌లో 30 ప్రశ్నలు, రీజనింగ్ అండ్ లాజికల్ డిడక్షన్‌లో 30 ప్రశ్నలు, జనరల్ నాలెడ్జ్ అండ్ కరెంట్ అఫైర్స్‌లో 30 ప్రశ్నలు, ఇంగ్లిష్ లాంగ్వేజ్‌లో 60 ప్రశ్నలు, ఆప్టిట్యూడ్ ఫర్ సర్వీస్ సెక్షన్‌లో 50 ప్రశ్నల చొప్పున మొత్తం 200 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలుంటాయి. మీకు హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్ రంగంపై ఆసక్తి ఉంటే నిరభ్యంతరంగా ఈ పరీక్ష రాయవచ్చు. ప్రస్తుతం ఉద్యోగ మార్కెట్ సరళి ప్రకారం బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ లాంటి కోర్సులు చేస్తే త్వరగా ఉద్యోగం పొందే అవకాశం ఉంది. మీరు బీఎస్సీ (కంప్యూటర్స్) కోర్సు పూర్తిచేసి ఐదేళ్లు అయింది కాబట్టి, డిగ్రీలో చదివిన కంప్యూటర్ సబ్జెక్టులను మరొక్కసారి పూర్తిగా చదివి, ఎమ్మెస్సీ (కంప్యూటర్ సైన్స్) / ఎమ్మెస్సీ (డేటా సైన్స్) /ఎంసీఏ లాంటి పీజీ కోర్సులు చేయొచ్చు. మీకు ఎంబీఏ మీద ఆసక్తి ఉంటే ఎంబీఏ (బిజినెస్ అనలిటిక్స్) గురించీ ఆలోచించండి. ముందుగా మీరు 'ఆర్', 'పైతాన్' లాంటి ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లపై గట్టి పట్టు సాధించండి. ఆ తరువాత ఆసక్తి ఉన్న రంగానికి సంబంధించిన సాఫ్ట్‌వేర్‌లను ప్రైవేటుగా నేర్చుకొని మీ ఉద్యోగావకాశాలను మెరుగుపర్చుకోండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ఉద్యోగాలు

బెల్-బెంగళూరులో ట్రెయినీ ఇంజినీర్లు

బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్) తాత్కాలిక ప్రాతిపదికన 8 ట్రెయినీ ఇంజినీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: బీఈ/బీటెక్/ బీఎస్సీ ఇంజినీరింగ్ (కంప్యూటర్ సైన్స్/సీఎస్ఈ).
వయసు: 28 ఏళ్ల ఉండాలి.
కాంట్రాక్ట్ వ్యవధి: 02 ఏళ్లు.
ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు ఫీజు: రూ.150.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
చిరునామా: Manager HR (MS/HLS&SCB), Bharat Electronics Ltd, Jalahalli post, Bengaluru -560013.
దరఖాస్తుకు చివరి తేదీ: 31.03.2023.
వెబ్‌సైట్: https://bel-india.in/

బెల్-బెంగళూరులో ప్రాజెక్ట్ ఇంజినీర్లు

బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్) 12 ప్రాజెక్ట్ ఇంజినీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: బీఈ/ బీటెక్ (ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్, టెలికమ్యూనికేషన్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్).
అనుభవం: కనీసం 2 ఏళ్ల పని అనుభవం ఉండాలి.
వయసు: 32 ఏళ్ల మించకూడదు.
ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు ఫీజు: రూ.400.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
చిరునామా: Sr. Dy. Gen. Manager (HR/Military Communications & MR), Bharat Electronics Limited, Jalahalli Post, Bengaluru - 560013.
దరఖాస్తుకు చివరి తేదీ: 25.03.2023
వెబ్‌సైట్: https://bel-india.in/

నోటిఫికేషన్స్

అప్రెంటిస్‌షిప్

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ..

ముంబయిలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హ్యూమన్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ దేశవ్యాప్తంగా రీజియన్ల వారీగా సీబీ శాఖల్లో ఏడాది అప్రెంటిస్‌షిప్ శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
అప్రెంటిస్ ఖాళీలు: 5000 (తెలంగాణలో 106, ఏపీలో 141)
కేటగిరీ వారీగా: ఎస్సీ- 763, ఎస్టీ- 416, ఓబీసీ- 1162, ఈడబ్ల్యూఎస్- 500, జనరల్- 2159.
అర్హత: గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేట్ డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత.
వయసు: 31.03.2023 నాటికి 20- 28 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్లు, బీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల సడలింపు.
స్టైపెండ్: నెలకు రూ.10000 (రూరల్ బ్రాంచ్), రూ.12000 (అర్బన్ బ్రాంచ్), రూ.15000 (మెట్రో బ్రాంచ్)తో పాటు ఇతర అలవెన్సులు.
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష, ఇంటర్వ్యూ, మెడికల్ ఫిట్‌నెస్, ధ్రువపత్రాల పరిశీలన, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అనుసరించి.
రాత పరీక్ష: ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. 1. క్వాంటిటేటివ్, జనరల్ ఇంగ్లిష్, రీజనింగ్ ఆప్టిట్యూడ్, కంప్యూటర్ నాలెడ్జ్ 2. బేసిక్ రిటైల్ లయబిలిటీ ప్రొడక్ట్స్ 3. బేసిక్ రిటైల్ అసెట్ ప్రొడక్ట్స్ 4. బేసిక్ ఇన్‌వెస్ట్‌మెంట్ ప్రొడక్ట్స్ 5. బేసిక్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్స్ అంశాల్లో ప్రశ్నలు అడుగుతారు.
దరఖాస్తు రుసుము: రూ.800(ఎస్సీ, ఎస్టీ, మహిళా అభ్యర్థులకు రూ.600; దివ్యాంగులకు రూ.400).
దరఖాస్తుకు చివరి తేదీ: 03-04-2023.
ఆన్‌లైన్ పరీక్ష తేదీ: ఏప్రిల్ 2వ వారం, 2023.
ఆన్‌లైన్ దరఖాస్తు: www.apprenticeshipindia.gov.in/candidatelogin

వాక్-ఇన్స్

పార్ట్ టైం టీచర్ పోస్టులు

హైదరాబాద్‌లోని కేంద్రీయ విద్యాలయం, సీఆర్‌పీఎఫ్ బార్కాస్ 2023-24 విద్యా సంవత్సరానికి కాంట్రాక్టు ప్రాతిపదికన పార్ట్ టైం టీచర్ల నియామకానికి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
1. పీజీటీ (హిందీ/ ఇంగ్లిష్/ కంప్యూటర్ సైన్స్/ బయాలజీ/ కెమిస్ట్రీ/ మ్యాథ్స్/ ఫిజిక్స్)
2. టీజీటీ (హిందీ/ ఇంగ్లిష్/ సంస్కృతం/ సైన్స్/ గణితం/ సోషల్ స్టడీస్), స్పోకెన్ ఇంగ్లిష్ టీచర్
3. పీఆర్టీ- ప్రైమరీ టీచర్
4. కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్
5. స్పోర్ట్స్ కోచ్/ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్/ మ్యూజిక్ టీచర్/ ఎడ్యుకేషనల్ కౌన్సెలర్
అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లొమా, బీఈడీ, డీఈడీ, సీటీఈటీ/ టెట్.
ఇంటర్వ్యూ తేదీలు: మార్చి 24, 25
వేదిక: కేంద్రీయ విద్యాలయం, సీఆర్‌పీఎఫ్ బార్కాస్, హైదరాబాద్
వెబ్‌సైట్: https://hyderabadcrpf.kvs.ac.in/school-announcement

కేంద్రీయ విద్యాలయం, సికింద్రాబాద్‌లో..

సికింద్రాబాద్‌లోని కేంద్రీయ విద్యాలయం (బొల్లారం, హకీంపేట్) 2023-24 విద్యా సంవత్సరానికి కాంట్రాక్టు ప్రాతిపదికన పార్ట్ టైం టీచర్ల నియామకానికి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
1. పీజీటీ (హిందీ/ ఇంగ్లిష్/ మ్యాథ్స్/ ఫిజిక్స్/ బయాలజీ/ కెమిస్ట్రీ/ హిస్టరీ/ జాగ్రఫీ/ ఎకనామిక్స్/ కామర్స్/ కంప్యూటర్ సైన్స్) 2. టీజీటీ (హిందీ/ ఇంగ్లిష్/ సంస్కృతం/ గణితం/ సైన్స్/ సోషల్ సైన్స్) 3. కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ 4. పీఆర్టీ- ప్రైమరీ టీచర్ 5. స్పోర్ట్స్ కోచ్ 6. డాక్టర్ 7. స్టాఫ్ నర్స్ 8. కౌన్సెలర్, యోగా కోచ్, డ్యాన్స్ కోచ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ 9. స్పెషల్ ఎడ్యుకేటర్
అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లొమా, బీఈడీ, డీఈడీ, సీటీఈటీ/ టెట్.
ఇంటర్వ్యూ తేదీలు: మార్చి 24, 27
వేదిక: సంబంధిత కేంద్రీయ విద్యాలయాల్లో.
వెబ్‌సైట్: https://bolarum.kvs.ac.in/school-announcement

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

వర్డ్‌ప్రెస్ డెవలప్‌మెంట్
సంస్థ: ఆర్ఎంసీ ఎడ్యుకేషనల్ సర్వీస్ సెంటర్
స్టైపెండ్: నెలకు రూ.1,500-3,500
దరఖాస్తు గడువు: మార్చి 31
అర్హతలు: సీఎస్ఎస్, హెచ్‌టీఎంఎల్, జావా స్క్రిప్ట్, పీహెచ్‌పీ, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్, వర్డ్‌ప్రెస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/315562

వెబ్ డెవలప్‌మెంట్
సంస్థ: రుద్రాక్ష వెల్ఫేర్ ఫౌండేషన్
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: మార్చి 31
అర్హతలు: సీఎస్ఎస్, హెచ్‌టీఎంఎల్, జావా స్క్రిప్ట్, మైఎస్‌క్యూఎల్, పీహెచ్‌పీ నైపుణ్యాలు
☛ internshala.com/i/3520e4

గ్రాఫిక్ డిజైన్
సంస్థ: బైనరీ ట్యాగ్స్ ఎల్ఎల్‌పీ
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: మార్చి 31
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, కోరల్‌డ్రా నైపుణ్యాలు
* internshala.com/i/732b6b

కంటెంట్ రైటింగ్
సంస్థ: ద డిజిటల్ క్లిక్స్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: మార్చి 31
అర్హతలు: బ్లాగింగ్, క్రియేటివ్ రైటింగ్, సెర్చ్ ఇంజిన్ మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/02eea4

హైదరాబాద్‌లో

పీహెచ్‌పీ డెవలప్‌మెంట్
సంస్థ: క్రాబ్‌రూమ్ ఎల్ఎల్‌పీ
స్టైపెండ్: నెలకు రూ.25,000
దరఖాస్తు గడువు: మార్చి 31
అర్హతలు: కోడ్ ఇగ్నైటర్, జావా, జావా స్క్రిప్ట్, జేక్వెరీ, లారావెల్, మైఎస్‌క్యూఎల్, నోడ్.జేఎస్, పీహెచ్‌పీ, పైతాన్, వర్డ్‌ప్రెస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/d686a6

మార్కెటింగ్
సంస్థ: వియ్‌మేక్‌స్కాలర్స్
స్టైపెండ్: నెలకు రూ.11,000
దరఖాస్తు గడువు: మార్చి 30
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
☛ internshala.com/i/d519fe

బిజినెస్ డెవలప్‌మెంట్
సంస్థ: న్యస్త గ్రామోజ్వల సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: మార్చి 30
అర్హతలు: సేల్స్ అండ్ మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/6de39d

అడ్మినిస్ట్రేషన్ అసిస్టింగ్
సంస్థ: న్యస్త గ్రామోజ్వల సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: మార్చి 30
అర్హతలు: ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-పవర్ పాయింట్, ఎంఎస్ వర్డ్, ట్యాలీ నైపుణ్యాలు
☛ internshala.com/i/0fba21

సోషల్ మీడియా అండ్ ఇన్‌ఫ్లుయెన్సర్ బౌటిరీచ్
సంస్థ: అబీ ఆన్‌లైన్ షాపింగ్
స్టైపెండ్: నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: మార్చి 30
అర్హతలు: కేన్వా, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-వర్డ్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/5ebb84

ఫ్రీ సేల్స్
సంస్థ: మల్టిప్లయర్ సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.20,000
దరఖాస్తు గడువు: మార్చి 30
అర్హతలు: సేల్స్ అండ్ మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/47b65f